# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

అన్నవరం దేవస్థానం కొండపైకి మెట్లు ఎక్కుతున్నాం నేనూ, సురేష్. పట్టుబట్టల్లో, పెళ్లి ముస్తాబులో ధగధగలాడిపోతున్నాం. మాముందు పెద్ద బాబాయి, పెద్ద పిన్ని, చిన్న బాబాయి, చిన్న పిన్ని, వెనుక అత్తయ్యా, మామయ్య జంటలుగా ఎక్కుతున్నారు. దారంతా కోలాహలంగా, సందడిగా, భక్తులతో, పెళ్లి జంటలతో కిటకిటలాడుతోంది.

పెద్దబాబాయి, మామయ్య ముందుగా వెళ్లి టిక్కెట్లిచ్చి కౌంటరులో సత్యన్నారాయణ వ్రతం టిక్కెట్లు కొన్నారు. చిన్న బాబాయి, చిన్న పిన్ని కలసి వ్రతానికి కావాల్సిన పూజా సామగ్రిని కొంటున్నారు.

అందరం కలసి వ్రతాలు జరిపించి చావడిల దగ్గరికి వెళ్లాము. ఇంకా వ్రతాలు మొదలుపెట్టని చావడీ దగ్గరికి అంతా కలసి వెళ్లి అనువుగా అందరం ఒకే దగ్గర వ్రతాలు చేయించుకునే ప్రదేశాలని వెతుకుతున్నారు బాబాయి వాళ్ళు. సురేష్, నేను మాత్రం ఇదేమీ పట్టనట్లు ఒకరివంక ఒకరం దొంగచూ



## తొలగిన భ్రమలు

-మాన్యం అచ్యుత లక్ష్మీకుమారి

**ఆంధ్రభూమి దినపత్రిక ఉగాది పోటీలో ఎంపికైన కథ**

పులు చూసుకుంటున్నాము.

మొత్తానికి అందరికీ స్థలాలు అమిరాయి. మరొక స్థలం చూపించి మూడు జంటలూ వాళ్ల వాళ్ల స్థలాల్లో కూర్చున్నారు. అన్ని జంటలముందు వ్రతం చేయించే పసుపుపచ్చని నలు చదరపు వస్త్రాలు, దీపపు ప్రమిదలు, నీళ్లగ్లాసులు, స్వామివారి ముద్రలు, ఆకులు, వక్కలులాంటి వ్రత సరంజామా అంతా తీసుకొచ్చి సర్ది పెట్టారు అర్చకులు. మైకులో వ్రత విధానం చెప్పి వ్రతం చేయించబోయే పురోహితుడు భక్తులకి ఏవేవో సూచనలు చెప్తున్నారు.


సురేష్, నేను నిలబడే ఉన్నాం. పెద్దబాబాయి, పెద్దపిన్ని మమ్మల్ని కూర్చోమని సైగలు చేస్తున్నారు. కానీ సురేష్ అదేమీ పట్టించుకోవడంలేదు. నా చేయి పట్టుకుని దూరంగా లాక్కెళ్లిపోతున్నాడు. వెనుక నుండి బాబాయి వాళ్లు గట్టిగా అరుస్తున్నారు

"సురేష్...సురేష్...ఆగు. ఎక్కడికి?" నేను అరుస్తున్నాను.



## ఐసకే సాధ్యం

ఎప్పుడు, ఎక్కడ ఉన్నా తన అందంతో అందర్నీ అలరించే ఐశ్వర్యా రాయ్ కొత్త చిత్రం గురించి ఆమె అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీపక్‌నాయర్ కొత్త ఇంగ్లీష్ చిత్రం 'ది మిస్ట్రెస్ ఆఫ్ స్పైసెస్'లో నటించిన ఐశ్వర్యారాయ్ ఆచిత్రానికి అసెట్ అంటున్నారంతా. ఈ చిత్రం ఇండియాతో పాటూ యూకెలో విడుదలవుతోంది. తక్కువ చిత్రాల్లో నటించి ఎక్కువ ఇమేజ్‌ని సాధించడం ఆమెకే సాధ్యం అంటున్నారంతా.




"అక్కా...లేవే..." చెవిలో పెద్దగా శివ అరిచిన కేక.

త్రుళ్లిపడి కళ్ళు తెరిచాను నేను. చుట్టూ చూసాను. అంతా అయోమయంగా ఉంది. నేనున్నది అన్నవరంలో సురేష్ ప్రక్కనకాదు. నా మంచం మ్మీద. నా ప్రక్కన కూర్చుని నా తమ్ముడు శివ నన్ను పట్టుకుని కుదుపుతూ నవ్వుతున్నాడు.

"ఏమిటక్కా! అప్పుడే బావగారు కల్లోకి వచ్చేసారా?" నవ్వుతూ అడిగాడు శివ.

అమ్మ కూడా నవ్వుతోంది లోపలి నుండి.

"పోరా" సిగ్గుపడుతూ కసురుకున్నాను వాడిని. అయితే ఇంతవరకూ నేనున్నది కలలోనన్నమాట. ఎంత మధురమైన కల. అప్రయత్నంగా వేలికున్న నిశ్చితార్థపు ఉంగరాన్ని తడిమాను. కెంపులీనుతున్న నా బుగ్గలాగే అది కూడా తళతళలాడుతోంది. నా తలలో చిక్కుబడిన అక్షతలు మంచంమీద అక్కడక్కడ ఉన్నాయి.

ఆ ముందు రోజే సురేష్‌తో నిశ్చితార్థం జరిగింది. నా వ్రేలికి ఉంగరం తొడిగిన సురేష్ చేతి స్పర్శ నాలో ఇంకా గిలిగింతలు రేపుతూనే వుంది. సురేష్ రూపం అప్పుడే నా మదిలో ఎంత గట్టిగా ముద్ర పడిపోయింది. నిన్న నిశ్చితార్థం జరిగే సమయంలో సురేష్ వాళ్ల అమ్మగారు అన్నారు అన్నవరంలో నూతన దంపతులచేత వ్రతం చేయించాలని. ఇంతలోనే నా ఆలోచనలు ఎంత ముందుకు వెళ్లిపోయి కలలు కనే స్థాయికి ఎదిగిపోయాయి. సురేష్ బ్యాంకు ఉద్యోగి. నిజానికి అతను నాకు అందనంత ఎత్తులో ఉన్నాడు. నావంటి సామాన్యమైన ఆడపిల్లకి ఒక బ్యాంకు ఉద్యోగి భర్తగా రావడం నిజంగా చాలా అసాధ్యమే.

చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవాళ్లు, ఆటో డ్రైవర్లు... ఇలా చాలా చాలామంది వచ్చారు. నాన్న వాళ్లల్లో ఎవరో ఒకరికి ఇచ్చి చేసేద్దామనుకున్నారు. ఆయన ఆర్థిక స్థితి అంతంతమాత్రమే మరి. కానీ బాబాయిలు ఊరుకోలేదు.

బాబాయిల పట్టుదలవల్లే సురేష్ సంబంధం కుదిరింది. రాధని మంచి ఉద్యోగస్థుడికి ఇవ్వాలని నాన్నతో పెద్ద తగాదా పెట్టుకున్నారు. బాబాయిలిద్దరికీ నేనంటే చాలా ప్రేమ.

చిన్నప్పుడు నేను ఎక్కువగా వాళ్ల ఇళ్ళ దగ్గరే ఉండేదాన్ని. బాబాయిలిద్దరికీ ఇద్దరేసి మగపిల్లలు తప్ప ఆడపిల్లలు లేరు. ముగ్గురన్నదమ్ములకు నేనొక్కదాన్నే ఆడపిల్లనన్నమాట. రెండులక్షల కట్నం, పదితులాల బంగారం, లాంఛనాలు ఇచ్చేటట్లు ఒప్పుకుని సురేష్ సంబంధం ఖాయం చేసారు బాబాయిలు.

వాళ్ల అభిమానానికి, నామీద వాళ్లకున్న వాత్సల్యానికి అమ్మానాన్న పొంగిపోయారు. వాళ్ళు చేస్తానన్న ఆర్థికసాయానికి నాన్న కళ్లు ఆనందంతో చెమర్చాయి.

నాకిందులో విడ్డూరం ఏమీ అనిపించలేదు. ఎందుకంటే నాన్న, బాబాయిలకు ఎంతో చేసారు. దానికిది రుణం తీర్చుకోవడం అనుకుంటున్నారేమో మరి. ఎంత రుణం తీర్చుకోవడం అనుకున్నా నాన్న చేసిన దానికి ఇది చాలా తక్కువే అవుతుంది.

తాతయ్య చనిపోయేనాటికి నాన్న ఒక్కరే పెద్దవారట. బాబాయిలు, అత్త చిన్నపిల్లలు. ఒక బడ్డీ కొట్టు, సోడా మిషన్ తప్ప వేరే ఆస్తులులేని మధ్య తరగతి కుటుంబం. చదువు వదిలిపెట్టి తాతయ్య మిగిల్చిపోయిన ఆ బడ్డీకొట్టు, సోడామిషన్ అందిపుచ్చుకుని వాటిమీద సంసారపు బండిని నడిపించారు నాన్న.

పెద్ద సంసారం, చిన్న సంపాదన. ఎన్నో కష్టాలుపడి బాబాయిలిద్దరినీ ఉన్నంతలో చదివించి ఒక స్థాయికి చేర్చారు. నాన్నమ్మ పోయిన తరువాత అందరికీ వండి వార్చి పెట్టేందుకన్నట్లు మరో పేదింటి పిల్ల అయిన అమ్మను

పెళ్లి చేసుకున్నారట.

పెద్దబాబాయి స్కూలు టీచరైతే, రెండో బాబాయి పోలీసు కానిస్టేబుల్. వాళ్లకి పెళ్లిళ్ళు జరగడం పెద్ద కష్టం కాలేదు. అయితే అత్త పెళ్లి కోసమే చాలా కష్టపడ్డారట. ఎంత ప్రయత్నించినా అత్తని ఏ చిరుద్యోగికి కూడా ఇచ్చి పెళ్లి చేయలేకపోయారు. తనలాగే చిన్న బడ్డీ కొట్టు నడుపుకునే ఆయనకిచ్చి అతి కష్టంమ్మీద పెళ్లి చేయగలిగారట. నాన్నకి నేనూ, తమ్ముడు పుట్టుకొచ్చాం. బ్రతుకు బండిని పైమెట్టుకి ఎక్కించలేకపోయినా క్రింద మెట్టుకి జారనీయకుండా అతి జాగ్రత్తగా ఆ బడ్డీ కొట్టుమీదే సాఫీగా నడిపిస్తున్నారు నాన్న. ఇటువంటి పరిస్థితిలో ఒక బ్యాంకు ఉద్యోగితో నా పెళ్లి జరగబోవడం ఎంతో అదృష్టమేకదా!

***

"అక్కా! నీకు ఫోను..." పక్కింటి పాప పిలిచింది.

"నాకా?" నాన్నకేమోలే. ఇంట్లో నేనుతప్ప ఎవరూలేరు. సురేష్ వాళ్లింటికి వెళ్లాడు. ఊరి నుండి బాబాయిలు, అత్త అంతా వచ్చి అమ్మ, నాన్న, తమ్ముడు కలసి వెళ్లారు. తలుపు దగ్గరగా వేసి పక్కింటికి వెళ్లాను. ఫోను పక్కన పెట్టి ఉంది. అంటే లైనులో ఉన్నారన్నమాట.

"ఎవరండి మీరు?" మర్యాదగా అడిగాను నేను.

"హాయ్! నేనే గుర్తుపట్టలేదా?" ఫోనులో చిలిపి స్వరం. నాకేమనాలో తోచలేదు. ఎవరో గుర్తుకురాలేదు.

"హలో నేనే. ఎక్కువగా ఆలోచించకు. మీవాళ్లంతా మా ఇంట్లో వున్నారు. నువ్వు ఒక్కదానివే ఉంటావని తెల్సు. అందుకే పలకరించాలనిపించింది. ఇప్పుడు గుర్తుకువచ్చానా నేనెవరో?" ఫోనులో సురేష్ ఆట పట్టించే నవ్వు.

నా గొంతు గుండె ఏకమైనట్లు ఉద్వేగంతో ఊపిరాడనట్లు అయిపోయింది. నా కళ్ళు సిగ్గు బరువుతో వాలిపోయాయి. బుగ్గలు మందారాలయ్యాయి. ఫోనులో సురేష్ పిలుస్తున్నాడు.

నా నోట మాట రావడంలేదు. పక్కింటి ఆంటీ నావంకే కుతూహలంగా చూస్తోంది.

నేను తక్కున ఫోను పెట్టేసి ఒక్క పరుగుతో మా ఇంటికొచ్చి పడ్డాను. మనసు మందలిస్తోంది. సురేష్ చెప్పేది పూర్తిగా వినకుండా ఫోన్ పెట్టేసానేమో! కంగారో, ఆనందమో అర్థంకాని అనిర్వచనీయమైన స్థితి నన్ను నిలువనీయడంలేదు.

అమ్మావాళ్ళు వచ్చారు. బాబాయి వాళ్ళు అటునుంచి అటే వాళ్లవాళ్ల ఊళ్లకు వెళ్లిపోయారు. అమ్మా, నాన్నా సురేష్ వాళ్ల గురించి తెగ సంబరంగా చెప్పుకుంటున్నారు.

వాళ్ల ఇల్లు, ఇంట్లో ఫర్నిచర్, వాళ్ల మర్యాదలు, మంచితనం, వాళ్ళు పెట్టిన విందు భోజనం గురించి తలచుకుని ఆనందంగా, సంబరంగా చెప్పుకుంటూ మురిసిపోతున్నారు.

నాకు పట్టబోయే అదృష్టానికి ఎంతో పరవశించిపోతున్నారు. వాళ్ల మాటలు చాటుగా వింటున్న నాకు కాళ్ళు నిలవడంలేదు. ఆకాశంలో తేలిపోతున్నట్లుగా ఉంది.

"వాళ్ళు వారం పదిరోజుల్లో కట్నం డబ్బు మొత్తం సమకూర్చమంటున్నారు. మాకూ ఖర్చులవీ ఉంటాయి కదా! పెళ్లికి ముందే అన్నీ సెటిల్ చేసుకుంటే బాగుంటుంది అంటున్నారు వియ్యంకుడుగారు" నాన్న అమ్మతో అంటున్నారు.

"ఔనుమరి. ఎక్కడైనా ఇలాగే జరుగుతోంది ఈరోజుల్లో. పెళ్లికి ముందే ఇచ్చి పుచ్చుకోవడాలు చేస్తున్నారు తరువాత తేడాలు రాకుండా. మరి మీ తమ్ముళ్ళేమన్నారు?" అడిగింది అమ్మ.

"వారంరోజుల్లో సర్దుతారట. మన ఏర్పాట్లు మనల్ని చేసుకోమన్నారు. వాళ్లిచ్చిన ధైర్యమే కదా మనకిది. మన పిల్ల అదృష్టవంతురాలు" అన్నారు నాన్న.

***

ఆ మర్నాటి నుంచి చకచకా అన్ని ఏర్పాట్లు జరిగిపోతున్నాయి. కట్నం సొమ్ము బాధ్యత పూర్తిగా బాబాయిలకి వదిలి పెట్టేసి నాన్న తన దగ్గర ఉన్న సొమ్ము నాకూ, సురేష్‌కి కొనవలసిన బట్టలు, నగలు కొనేశారు.

శుభలేఖలు అచ్చుకి ఇచ్చేశారు. చాలామందికి శుభలేఖలు కూడా పంచేశారు. దగ్గర బంధువులని ముందుగా రమ్మని ఆహ్వానించారు. అప్పుడే అత్త, అమ్మ తరవు మావయ్యలు, వాళ్ళ భార్యలు సహాయానికి వచ్చేశారు.

మొత్తానికి పెళ్ళి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయనిపించేరు నాన్న. నేను, తమ్ముడు, నా ఫ్రెండ్స్ కొంతమంది కలిసి నా క్లాస్‌మేట్స్‌కి, తమ్ముడి క్లాస్‌మేట్స్‌కి శుభలేఖలు పంచేశాం.

## వెడల్ సీల్

అంటార్కిటికాలో నివసించే వెడల్‌సీల్ 1800అడుగుల లోతున నీటిలో 70 నిముషాల పాటు ఊపిరి బిగపట్టి ఉండగలదు.

## లవర్స్‌లైట్

అమెరికాలోని బోస్టన్‌కు ఆగ్నేయదిశలో ఉండే మినోట్స్‌లెడ్జ్ లైట్‌హౌస్ నుంచి వెలుతురు 1-4-3 క్రమంలో ప్రసరిస్తుంది. ఇది ఆంగ్లభాషలో ఐ లవ్‌యూ అనే వాక్యంలోని పదాల సంఖ్యలో ఉంది కాబట్టి దీనిని లవర్స్‌లైట్‌గా వ్యవహరిస్తారు.


## అల్బట్రాస్

సృష్టిలో ఎన్నో విచిత్రజీవులున్నాయి. ఎగరడంలో మిన్న అనిపించుకునే పెద్ద సముద్రపు పక్షి అల్బట్రాస్ ముక్కు వంగి ఉంటుంది. ఇది ముక్కును గునపం మాదిరిగా ఉపయోగించుకుంటుంది.

## దుంపలలో విటమిన్లు

ఉల్లిగడ్డలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. కేలరీల శక్తి పొటాషియం కూడా వీటిలో ఎక్కువగానే ఉంటుంది. ఉడికించిన దుంపల నుంచి తీసిన రసాన్ని ఆమ్లాధిక్యం వల్ల కలిగే ఆసిటోసిస్ అనే వ్యాధికి ఔషధంగా ఉపయోగించవచ్చు.

-రాంబాబు



ఇంక కల్యాణ ఘడియ కోసం నా మనసు, తనువు కోటి ఆశలతో, శతకోటి కోరికలతో ఎదురుచూస్తున్నాయి. అనిర్వచనీయమైన ఆనందానుభూతితో నా హృదయం విహంగమే అయి ఊహల ఆకాశంలో విహరిస్తోంది.


★★★

కట్నం డబ్బుకోసం పెళ్లి వాళ్ళు ఫోన్‌చేశారు. పెళ్లికి సెలవు పెట్టి వస్తామని ముందుగా సెలవు పెట్టడం కుదరదని బాబాయిలు ముందే చెప్పారు.

అందుకని నాన్న డబ్బుకోసం బాబాయిల దగ్గరకి వెళ్లారు. వెళ్లిన మరుస టిరోజునే తిరిగి వచ్చేశారు.


ఎండన పడి వచ్చారేమో ఉస్సూరంటూ ఈజీఛైర్‌లో కూలబడ్డారు. నేను గ్లాసుతో మంచినీళ్ళు తీసుకెళ్ళి ఇచ్చేను.

నీళ్ళు గడగడా తాగేసి నా వంక చూశారు తదేకంగా. ఆ కళ్లలో ఎందుకో నీలినీడలే కాదు కన్నీళ్ళు కూడా చిప్పిల్లినట్లనిపించింది నాకు.



## సౌందర్య రహస్యం

ఎంత వయస్సు పెరుగుతున్నా తల్లిలో ఇనుమడిస్తున్న అందం తాలూకు రహస్యాన్ని ఈషా పసిగట్టేసినట్టుంది. అందుకేనేమో ఈషా ఇప్పుడు ఎంత బిజీగా ఉన్నా మంచి ఫుడ్‌కి అలవాటు పడుతోంది. వయ స్సుని తగ్గించే జీరో కేలరీస్ ఫుడ్‌ని ఆమె ప్రిఫర్ చేస్తోందిప్పుడు. 'షూటిం గ్స్‌లో అత్యవసరం అయితే తప్ప ఫాస్ట్‌ఫుడ్స్‌ని తీసుకోవడం లేదు. అలా చేస్తే లేనిపోని ఆరోగ్యసమస్యలు వస్తున్నాయి' అంటోంది ఈషాడియోల్.




"ఏమిటండీ వచ్చేశారు? మీ తమ్ముళ్లని తీసుకుని అక్కడనుంచటే పెళ్ళి వాళ్లింటికి వెళ్లి కట్నం డబ్బు ఇచ్చి వచ్చేయలేకపోయారా?" అంది అమ్మ.

నాన్న నిర్జీవంగా పెదవి విరిచేరు. వడదెబ్బ తిన్న పక్షికూనలా మొహం వడిలిపోయి దీనాతిదీనంగా ఉంది.

"ఏ మొహం పెట్టుకుని వెళ్లమంటావు సీతా?" నాన్న సర్వంకోల్పోయిన వారిలా బావురుమన్నారు. చటుక్కున పైమీద తుండులో మొహం దాచుకు న్నారు. నేనూ, అమ్మ కంగారువడిపోయాం.

పెరట్లో పనిచేసుకుంటున్న అత్తకూడా గబుక్కున వచ్చేసింది. కొంచెం తేరుకున్న తర్వాత నాన్న నిదానంగా చెప్పారు.

★★★

"తమ్ముళ్లిద్దరూ చెరో పాతికవేలు ఇచ్చేరు. అంతకంటే తమవల్ల కాద న్నారు" నాన్న మాట విని అమ్మ, నేను అవాక్కయిపోయాం.

"అదేమిటి? చెరో లక్షా ఇస్తే కట్నం సరిపోతుందనుకున్నాం కదా!"

"మనం అనుకున్నాం. అది మన తప్పు. చెరోలక్ష ఇస్తామని వాళ్ళు అనలే దట. కట్నానికి సాయం చేస్తామన్నారట. ఆడపిల్లని కన్న తర్వాత అంత అజా గ్రత్తగా ఉండడులే మా అన్నయ్య. ఎంతో వెనకేసే ఉంటాడు అనుకున్నారట"

"ఎంత అన్యాయం! పూర్తిగా వాళ్ళ మాటలు నమ్మి కదండీ మనం ఇలా దిగిపోయాం. వాళ్ళకి చేసిందంతా మర్చిపోయి చివరికి మొండిచెయ్యి చూపి స్తారా దుర్మార్గులు" పూర్తిగా డీలాపడిపోయిన అమ్మ గద్గదంగా అంది.

"అలా అనకు సీతా! నా బాధ్యతగా వాళ్లకి చేశాను. వాళ్లకున్న ఆ చిన్న ఉద్యోగాల్లో పెళ్లాం పిల్లల్ని చూసుకుంటూ ఇంతకంటే ఎక్కువ సహాయం చేస్తారనుకోవడం మన భ్రమే కదా! వాళ్ళేం చెయ్యగలరు శక్తికిమించి" నాన్న వేదాంతిలా అన్నారు.

అమ్మకి చాలా కోపం వచ్చేసింది. కోపం, దుఃఖం కలగలిసిపోయి ముక్కు మొహం ఎర్రగా అయిపోయాయి.

"ఔను! మీ బాధ్యత! మరి మీ పిల్లల బాధ్యత ఎవరిది? కన్నపిల్లల భవి ష్యత్తు గాలికొదిలేసి తమ్ముళ్ళ కోసం పాటుపడ్డారు కదా! ఇప్పుడు కన్న పిల్లల్ని ఏ గంగలో దింపుతారో దింపండి. ఇప్పుడిలా పీకలమీద కత్తిలాంటి పరిస్థితి తీసుకొచ్చి తప్పుకుంటారా వెధవలు. ఏదైనా విషం మ్రింగి ఇంటిల్లి పాదీ చావడం తప్ప ఇంకేమార్గం కనిపించడంలేదు" ముక్కు చీదుతూ లోప లికెళ్లిపోయింది విసురుగా అమ్మ.

నా ఆకాశహర్మ్యం, కలల సౌధం ఒక్కసారిగా కుప్పకూలిపోయి నేలమట్ట మైపోయాయి. అంతవరకూ ఉన్న మా ఇంటిల్లిపాదీ ఆనందం, ఉత్సాహం ఒక్కసారిగా పాలపొంగుపై నీళ్లు చిలకరించినట్లుగా చప్పబడిపోయాయి. బాబాయిల నిజస్వరూపం, అసలు నైజం తెలిసి నా గుండె మండిపోతుంది.

వాళ్ళ భార్యలు తెచ్చిన కట్నం డబ్బులు భద్రంగా బ్యాంకుల్లోనే ఉన్నాయి. వాటిని కదిపి నాన్నకి సాయం చెయ్యడానికి వాళ్ళు నాన్నలాంటి అమాయకులు కాదు కదా!

'ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురుచూసి మోసపోకుమా!' అన్న ఏదో సినిమా పాట గుర్తుకొస్తోంది నాకు. ఎంత నిజం ఉంది అందులో.

ఇంటిల్లిపాదికీ బాధ, బెంగ, ఆందోళన. ఎలా జరుగుతుంది? ఏం జరుగు తుంది? ఏమిటి చెయ్యడం అన్న టెన్షన్. బాబాయిలిద్దరూ ఇచ్చింది యాభై వేలు.

దానికి మరొక లక్షా యాభైవేలు జతచెయ్యడం మాటలా? అది నాన్న వల్ల అవుతుందా? అంతకుముందే నగల కోసం, పెళ్లి ఖర్చుల కోసం నాన్న దొరి కిన అప్పల్లా చేశారు. అయినా మానవప్రయత్నంగా మళ్ళీ అప్పుకి బయలు దేరారు.

ఎక్కడకెళ్లినా చుక్కెదురైంది.

అమ్మ తన అన్నగారిని అడిగి చూసింది.

మామయ్య ఇవ్వకపోగా "ఆడపిల్లని కన్నవాళ్ళు ముందునుంచీ జాగ్రత్తప డాలమ్మా! ఆ మాత్రం జ్ఞానం లేకపోతే ఎలా?'' అని ఉచిత సలహా పారేశాడు.

నాన్న బాధ చూడలేకుండా ఉన్నాను.

ఏం చెయ్యాలి? ఏం చెయ్యాలి? అని తనలో తనే మథనపడుతూ మంచ మ్మీద అటూ ఇటూ పొర్లుతారే తప్ప ఒక్కక్షణం కూడా స్థిమితంగా నిద్రపోడు నాన్న. తిండి తినడు. అమ్మ ఏడుపుకి అంతేలేదు. పెళ్లి ముహూర్తం ఐదురో జుల్లోకి వచ్చింది.

ఎవరం చెప్పకపోయినా విషయమంతా పెళ్ళివాళ్లకి తెలిసిపోయింది. అప్పుడప్పుడూ ఫోన్‌లో చిలిపిగా పలకరించే సురేష్ ఫోన్ పలకరింపులు కట్ అయిపోయాయి.

సంబంధం క్యాన్సిల్ చేసుకుంటున్నట్లుగా వాళ్ల నుంచి ఫోన్ కూడా వచ్చే సింది. విషయం తెలిసిన దగ్గర బంధువులు అందరూ మామయ్యతో సహా అందరూ ఒక్కొక్కరే వెళ్ళిపోసాగేరు. ఇంట్లో ఎవరో చనిపోయినట్లుగా అమ్మానాన్న గొల్లుమని ఏడ్చారు. నా పరిస్థితి వర్ణనాతీతమై పోయింది. ముక్క లైన హృదయం స్తబ్దుగా మారిపోయింది. ఇల్లంతా స్మశాన నిశ్శబ్దం ఆవరిం చింది. అర్థరాత్రయింది. ఎవరికివాళ్ళే పడుకున్నారు గానీ ఎవరూ నిద్రపో వడం లేదు. ముందుంది అసలు గండం. పెళ్లి శుభలేఖలు అందరికీ చేరిపో యాయి. ఆరోజుకి అందరూ వచ్చేస్తారు.

ఎలా ఈపరిస్థితి తప్పించడం. ఫ్యాన్ వంక చూశాను. ఈ ఫ్యాన్‌కి ఉరివే సుకుని చనిపోతే? అసలు నావల్లేకదా ఇదంతా?

'వద్దు...' నా అంతరాత్మ హెచ్చరించింది.

నేను చనిపోతే అమ్మానాన్న తమ్ముడూ ఉంటారా? వాళ్ళూ చనిపోతారు. పెద్ద మచ్చ కూడా మిగులుతుంది.

అస్థిమితంగా పెరట్లోకి వచ్చాను. పెరట్లో నులకమంచం మీద పడుకున్న అత్తకూడా అస్థిమితంగానే కదులుతుంది. పాపం అత్త చిన్నతనం నుంచి అన్న గారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్న అత్త ఈ పరిస్థితుల్లో అన్నని వదిలి వెళ్ల లేకపోయింది. పేదింటి ఆడపిల్లగా పుట్టి పేదింటి ఇల్లాలిగానే మిగిలిపోయింది. అయినా ఉన్నంతలో ఆనందంగానే ఉంది. నాకు హఠాత్తుగా ఏదో జ్ఞానో దయం అయినట్టుగా అయింది.

అత్త, నేను ఈ ఇంటి ఆడపడుచులమే. అవే పరిస్థితులు, అదే పేదరికం. మరి కథ చర్వితచర్వణం కాదా? నా పరిస్థితి ఏమిటో నేను తెలుసుకోకుండా ఏదో భ్రమలో పడి అత్త కంటే ఉన్నతమైన జీవితాన్ని ఆశించడం, ఏదో బ్యాంకు ఉద్యోగికి భార్యని కావాలనుకోవడం అత్యాశే కాదు, దురాశ కూడా.

"అత్తా!'' దగ్గరికి వెళ్లి పిలిచేను. నా అలికిడికి, పిలుపుకి లేచి కూర్చుంది అత్త. కొంగుతో కళ్ళు గట్టిగా ఒత్తుకుని మొహం తుడుచుకుంది.

"నాన్నని తలుచుకుని బాధపడుతున్నావా అత్తా! నాన్న కోసం, నా కోసం ఒకటి చేస్తావా? నువ్వే చేయగలవు అత్తా! ఇంకెవ్వరూ చెయ్యలేరు''

"ఏమిటమ్మా అది?'' చెయ్యిపట్టుకుని లాగి మంచం మీద కూర్చోబెట్టు కుంది అత్త.

"అత్తా! బావకి నన్ను చేసుకుంటావా?'' అన్నాను. ఉలిక్కిపడింది అత్త. నావంక విస్మయంగా చూసింది.

"ఏమత్తా! బావకి నేనంటే ఇష్టం లేదా?'' అడిగేను.

నాకు తెలుసు బావకి నేనంటే చాలా ఇష్టం. చిన్నప్పటినుంచీ బావానేనూ నవ్వుతూ, తుళ్ళుతూ చాలా ఆనందంగా పెరిగాం.

చిన్నప్పుడు మా ఇద్దరికీ పెళ్లి చేద్దామనుకున్నారు కూడా. బావ పన్నెం డేళ్ల వయసులో చెట్టు మీద నుంచి జారిపడి కాలు విరగ్గొట్టుకుని అవిటివాడ య్యాడు. ఆ తర్వాత అమ్మానాన్నల ఆలోచనల నుంచి నా ఊహల నుంచి కనుమరుగయిపోయాడు.

"కానీ రాధా! బావ అవిటివాడు...'' అత్త ఏదో చెప్పబోయింది.


చప్పున అత్త నోరు చేత్తో మూసేశాను.

"అత్తా! ఇప్పుడు మేమందరం చచ్చిన శవాలతో సమానం. శవాలకన్నా అవిటితనం ఏమంత ఘోరమైంది కాదు. అనుకున్న ముహూర్తానికి నా పెళ్ళి జరగకపోతే మేమందరం బ్రతికున్నా కూడా చనిపోయినవాళ్లతో సమానమే. ప్లీజ్ అత్తా! కాదనకు. బావ చేస్తున్న ఆ చిన్న వ్యాపారంతో నాకు రెండుపూ టలా తిండి పెట్టగలిగితే చాలు. నువ్వు బ్రతికుతున్నంత ఆనందంగానూ నేనూ బ్రతకగలను. ప్లీజ్ అత్తా!'' ఎంతో దీనంగా కన్నీళ్లతో అర్థించేను.

అత్త చప్పున నా రెండుభుజాలు పట్టుకుని నన్ను దగ్గరికి లాక్కుని నన్ను తన గుండెల్లో పొదుపుకుంది. ఆమె సమాధానం ఏమిటో వర్షిస్తున్న ఆమె కన్నీళ్లు చెప్పకనే చెబుతున్నాయి.

హాయిగా ఊపిరి పీల్చుకున్నాను నేను.

★



## తోడూ నీడ

సల్మాన్‌ఖాన్, కత్రినాకైఫ్‌లు వీరిద్దరూ ఒకరిని విడిచి మరొకరు ఉండలే రేమో అన్పిస్తోంది. వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద అరెస్టయిన సల్మాన్ ఖాన్ ఇప్పుడు వార్తల్లో వ్యక్తి అయితే ఆయన్ని కలవడానికి జైలుకెళ్ళిన కత్రి నాకైఫ్ గురించే అంతా చర్చించుకుంటున్నారు. మామధ్య ఏమీలేదని చెప్పే కత్రినా స్నేహం వల్లే ఇలా కలిశానని చెబుతోంది. ఇదిలా ఉంటే కత్రినా కలిసి వచ్చాక సల్మాన్ బెయిల్‌పై విడుదలకావడం విశేషం.

